

యం పి పి ఎన్నికకు
సహకరించిన అందరికీ
ధన్యవాదాలు

- డిఎస్పీ నాగరాజు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 28 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 73

# ఇది కదా రాజకీయం అంటే...!



- తాటిపర్తి రాజకీయం ఇట్టానే ఉంటది....!!
- భవిష్యత్తు మనదే... ఏ ఒక్కరూ అధైర్యపడవద్దు
- నేనున్నా అంటున్న ఎమ్మెల్యే....

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 27):


నియోజకవర్గంలో రాజకీయం అనేది ఇలాగే ఉంటుందని మంచి వారిని మోసం చేస్తే తన మార్కు రాజకీయం ఈ విధంగానే చూపిస్తానని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎటువంటి ఘర్షణలు గొడవలు లేకుండా తన మార్కు రాజకీయం చూపారు. నియోజకవర్గంలో మూడు ప్రాంతాలలో ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా త్రిపురాంతకం మండల ఎంపీపీ ఎన్నికలలో అనేక రాజకీయాలను చేపట్టారు. ప్రజలకు చూపించారు.. అందుకు తగిన విధంగానే ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి రాజకీయం అంటే ఎలా ఉంటుందో గొడవలు ఉండవు ఎవరితో ఎటువంటి సంబంధం లేకుండా న్యాయబద్ధంగా తన మార్కు రాజకీయం చూపి చంద్రశేఖర్ తో పెట్టుకుంటే భవిష్యత్తులో ఇలాగే ఉంటుందంటూ వైరి వర్గాల తో పాటు పార్టీలో ఉంటూ నీచపు రాజకీయాలు చేస్తున్న కొందరికి తన రాజకీయం ఇలాగే ఉంటుంది అంటూ తెలియజేశారు. ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలో త్రిపురాంతకం ఎంపీపీ, ఎర్రగొండపాలెం కో ఆప్షన్ మెంబర్ పుల్లలచెరువు వైస్ ఎంపీపీ ఎన్నికలు ప్రశాంతంగా ప్రతిష్టాత్మకంగా జరుగు తుంటాయని భావిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి.ముఖ్యంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న త్రిపురాంతకం ఎంపీపీ ఎంపికలు రణరంగంగా మారాయి. అనేక గొడవలు జరుగుతాయని ప్రతి ఒక్కరు భావించారు.ఎంపీపీగా బరిలో నిలిచిన ఎంపీటీసీ సభ్యులపై ఆళ్ల ఆంజనేయ రెడ్డి అనూహ్యంగా కొందరు చేసిన రాజకీయ తప్పిదాల వలన ఎస్సీ ఎస్టీ కేసులో ఇరుక్కుని జైలు పాలయ్యారు. అక్కడనుండి ఎమ్మెల్యే తాటిపర్తి తన రాజకీయ చతురతను ప్రారంభించారు. ఎక్కడైతే ఎవరైతే ఎంపీపీ అభ్యర్థి పై కేసు నమోదు చేశారు. అందుకు కారణమైన వారితోనే సంబంధిత బాధితుని భార్యకు ఎంపీపీ అభ్యర్థిగా బరిలో నిలపడానికి అందుకు వారితోనే ఎంపీపీ అభ్యర్థిగా గెలుపొందడానికి చర్యలు చేపట్టారు. ఆ ఒక్క ఓటుతోనే నేడు జరిగిన ఎంపికలు ఆళ్ల వంశం ఎంపీపీ అభ్యర్థిగా ఎంపిక అయింది.. త్రిపురాంతకం మండల విషయం నియోజకవర్గం తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చలు జరిగాయి. సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి సైతం ఇటువంటి రాజకీయాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ఇటువంటి పద్ధతులు రాజకీయంలో సరికాదని తెలియజేసి ఉన్నారు.. అధికారంలో ఉండి ప్రతిపక్ష పార్టీల వలె కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ కనీసం బలం లేకున్నా లోపాయి కారి ఒప్పందాలతో అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల పార్టీకి కనువిప్పు కలిగే రీతిలో ఎమ్మెల్యే తాటిపర్తి తన రాజకీయాన్ని చూపి ఆళ్ల కుటుంబంలోని ఎంపీపీ ఎంపిక జరిగేటట్లు చర్యలు చేపట్టి మార్కు రాజకీయం చూపారు. 2లో

## రసవత్తర పోరులో త్రిపురాంతకం యంపిపి సీటు

# ఆళ్ళ కైవసం

- ఫలించిన తాటిపర్తి మంత్రాంగం





2లో

## మార్కాపురం యం పి పి గా

# బండి లక్ష్మి దేవి ఏకగ్రీవ ఎన్నిక

- అభినందించిన మాజీ ఎమ్మెల్యే అన్నా తదితరులు



2లో

## యం పి పి ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు - డిఎస్పీ నాగరాజు

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 27): మార్కాపురం డివిజన్ పరిధిలో గురువారం జరిగిన మార్కాపురం, త్రిపురాంతకం ఎంపిపి, పుల్లలచెరువు వైస్ ఎంపీపీ, వై. పాలెం కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో  సహకరించిన ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు మార్కాపురం డిఎస్ పి యు.నాగరాజు  కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు వారికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతున్నందున అధికారులకు ప్రజలందరూసహకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఎస్పీ ఆదేశాలతో  ఎక్కడికక్కడ పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. పుల్లలచెరువుకు వచ్చిన ఆయన మాట్లాడుతూ బందోబస్తు పట్ల వై. పాలెం సీఐ, పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ ను  గుడ్ వర్క్ అంటూ అభినందించారు.డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ పోలిసింగ్ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు, మార్గదర్శకాలతో విధులను నిర్వహిస్తున్నామని డీఎస్పీ తెలిపారు.

## మార్కాపురం యం పి పి గా బండి లక్ష్మి దేవి ఏకగ్రీవ ఎన్నిక

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 27): మార్కాపురం ఎంపీపీ గా బండి లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో బండి లక్ష్మీదేవి మాత్రమే ఎంపీపీ గా బరిలో ఉండడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన బండి లక్ష్మీదేవిని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అభినందించారు. మండలంలో మొత్తం 15 ఎంపీటీసీ స్థానాలు ఉండగా,ఇందులో గోగులదిన్నె ఎంపీటీసీ గత ఎన్నికల ఫలితాల అనంతరం రాజీనామా చేయగా ఇటీవలే నికరంపల్లి ఎంపీటీసీ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో 13 మంది వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు గురువారం ఎంపీపీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని మార్కాపురం  ఎంపీపీగా బండి లక్ష్మీదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బండి లక్ష్మి దేవి తిప్పాయపాలెం ఎంపీటీసీగా గత రెండున్నర సంవత్సరాలు వైస్ ఎంపీపీ గా పని చేశారు. గత మండల పరిషత్ ఎన్నికల్లో అప్పటి ఒప్పందం ప్రకారం వైఎస్ఆర్ సీపీకి చెందిన ఇరువురి ఎంపిటిసిలు ఒకరు రెండున్నర  సంవత్సరము.. మరొకరు రెండున్నర సంవత్సరము ఎంపీపీగా ఉండాలని తీర్మానించారు.ఇందులో భాగంగా మొదటి రెండున్నర సంవత్సరము పెద్ద యాచవరం ఎంపీటీసీ పోరెడ్డి అరుణ ఎంపీపీగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒప్పందం ప్రకారం ఆమె ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో, వైస్ ఎంపీపీ బండి లక్ష్మీదేవి ఇన్చార్జి ఎంపిపి గా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో ఆమె ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అభినందనలు తెలిపిన అన్నా రాంబాబు ఎంపిపి గా ఎన్నికైన బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి లను, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జడ్పీటీసీ నారు బాపన్ రెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు పోరెడ్డి  చెంచిరెడ్డి, వాల్మీకి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య,పలువురు ఎంపీటీసీలు నూతన ఎంపీపీ బండి లక్ష్మీదేవి ని, ఆమె భర్త కృష్ణారెడ్డి ని పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.




# ఇది కదా రాజకీయం అంటే...!

మొదటి పేజి తరువాయి ...

అలాగే పుల్లలచెరువు మండలం లో సమాన బలం ఉన్నా కూడా అదృష్టం తాటిపర్తి వర్గీయులకే దక్కింది. వైస్ ఎంపీపీగా బరిలో నిలిచిన రాములే లాటరీలో ఎంపికయ్యారు. నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం మండల కో ఆప్షన్ మెంబర్గా సయ్యద్ సాదిక్ భాష ఎంపికయ్యారు. మొత్తం మీద ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ రాజకీయం అంటే ఇలాగే ఉంటుందని పలువురు చాలా కుట్రలు చేసిన విషయం రాష్ట్ర అధిష్టానం విధితమే అని కానీ ఒకపార్టీని నమ్ముకుని ఉంటే పార్టీకి అనుగుణంగా నడుచుకోవాలని అలా కాక కుట్ర రాజకీయాలు చేస్తే భవిష్యత్తు నిర్ణయం మరోరకంగా ఉంటుందని అందుకు నిదర్శనంగా ఈ ఎన్నికలే అని అటువంటి వారు గుర్తు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఒక పార్టీలో ఉంటూ దశాబ్దాలుగా ఆ పార్టీ ద్వారా లబ్ధి పొందినవారు నీచపు రాజకీయాలు చేయటం నిజంగా దారుణమని ఈ విషయం ఈపాటికి అధిష్టానానికి తెలియజేశారని నిర్ణయం పార్టీ చూసుకుంటుందని ఆయన అన్నారు. జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో వైయస్సార్సీపి పార్టీకి నూటికి నూరు శాతం మెజార్టీ ఇవ్వడానికి నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న మాట వాస్తవమే అంటూ ఆయన తెలియ జేస్తున్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన సభ్యులను పూలమాలలు శాలువాలతో ఆయన సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసవత్తర పోరులో త్రిపురాంతకం యంపిపి సీటు ఆళ్ళ కైవసం

మొదటి పేజి తరువాయి ...

అగ్నిన్యూస్,త్రిపురాంతకం(మార్చి27): మండల పరిషత్ ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ సంచలన విజయం సాధించింది.త్రిపురాంతకం మండల పరిషత్ ఎన్నికల్లో నాటకీయ పరిణామాల మధ్య వైసీపీ ఎంపీపీ పీఠాన్ని ఆళ్ల సుబ్బమ్మ కైవసం చేసుకున్నారు.వైసీపీ ఎంపీపీ అభ్యర్థికి 8 మంది మద్దతుతో 9 ఓట్లతో విజయం వరించింది.వైసీపీ రెబల్ ఎంపీపీ అభ్యర్థి కి 7 మంది ఎంపీటీసీలు మద్దతు ఇవ్వడంతో  8 ఓట్ల బలం చేకూరింది.వైసీపీ ఎంపీపీ అభ్యర్థిగా ఆళ్ల అంజనేయరెడ్డి జైలుకు పోవడంతో ఆయన భార్య అయిన ఆళ్లసుబ్బమ్మ చేత  వైసీపీ అధిష్టానం నామినేషన్ వేయించింది. కాగా త్రిపురాంతకం మండలంలో భార్య, భర్తలు ఆళ్ల అంజనేయరెడ్డి, ఆళ్ల సుబ్బమ్మ ఇద్దరు  వైసీపీ ఎంపీటీసీలు. మండల పరిషత్ ఎన్నికల్లో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కీలకంగా వ్యవహరించారు.

## మానం బాలిరెడ్డి ని సన్మానించిన నగర పంచాయతీ వైసీపీ శ్రేణులు



అగ్ని. న్యూస్,గిద్దలూరు (మార్చి 27): నగర పంచాయతీ వైసీపీ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మానం బాలిరెడ్డిని గురువారం వారి నివాసంలో గిద్దలూరు నగర పంచాయతీ వైసీపీ శ్రేణులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి, సిఫారస్సు చేసిన మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిద్దలూరు లో పార్టీ బలోపేతానికి, విజయానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

# నూతన ఎంఈఓ కు సత్కారం



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 27): పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారి 2 నియమితులైన సందర్భంగా ఆ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మోడీ బాల నాయక్, విద్యాశాఖ అధికారి పోలా నాగభూషణ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కిచెన్ గార్డెన్ ఏర్పాటు లో హెచ్ యం లక్ష్మీ నారాయణ కృషి అభినందనీయం




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి27): మండలం లోని కొలుకుల యంపిపియస్ పాఠశాల ను యం ఇ ఓ ఆంజనేయులు గురువారంఆకస్మికంగా తనిఖీ చేసి, కిచెన్ గార్డెన్ పరిశీలించి అభినందించారు. ఉపాధ్యాయులను ,వంట వారినీ మంచి కూరగాయలు , ఆకుకూరలు పెంచి పిల్లల ఆరోగ్యానికి దోహద పడటం మంచి పరిణామమన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహించి కిచెన్ గార్డెన్ ఏర్పాటు , పర్యవేక్షణ లో హెచ్ యం లక్ష్మీ నారాయణ చక్కని కృషి చేశారనీ , అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతీ పాఠశాలలో తప్పని సరిగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలనీ , అందుకోసం మండలంలోని 52 పాఠశాలలకు 5000 రూపాయల చొప్పున నిధులు కూడా మంజూరు చేయటం జరిగిందన్నారు. అందులో భాగంగా 5000 రూపాయలను ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ కు అందజేశారుప్రధానోపాధ్యాయులు ఆయమ్మ, వంట వారి ద్వారా ఏర్పాట్లు చేసుకుని నిరంతర పర్యవేక్షణ వుండాలన్నారు. ప్రతీ పాఠశాలలో కూడా ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆర్గానిక్ కూరగాయలు, ఆకుకూరలు పెంచి మధ్యాహ్నభోజనం తయారు చేయించాలని హెచ్ యం లను కోరారు. ఆకస్మిక సందర్శనలో భాగంగా యంఇఓ ఆంజనేయులు యంపిపియస్ కొలుకులతో పాటు యంపిపియస్ చెన్నరాయనిపల్లి , చిన్నకొలుకుల పాఠశాలలను సందర్శించి పాఠశాలలలో ఉపాధ్యాయులతో కలసి మొక్కలు నాటడం జరిగింది. పచ్చదనం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు తో పాటు క్లస్టర్ చైర్మన్ బాలూ నాయక్,సిఆర్ యంటీ హనుమా నాయక్ , ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సాయి నితీష్, రాంబాబు, ఉపాధ్యాయులు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యర్రంరెడ్డి చెన్నారెడ్డి దశదినకర్మలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,కనిగిరి (మార్చి 27): పట్టణంలోని పవిత్ర కన్వెన్షన్ హాల్ నందు హైకోర్టు పి.పి యర్రంరెడ్డి నాగిరెడ్డి తండ్రి యర్రంరెడ్డి చెన్నారెడ్డి ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం దశదినకర్మ సందర్భంగా గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు, తదితర నాయకులు పాల్గొని కార్యక్రమంలో పాల్గొని చెన్నారెడ్డి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# యంపిపి కి శుభాకాంక్షలు తెలిపిన డి డి ఓ, ఎంపిడిఓ, సిబ్బంది



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 27): మార్కాపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్ష స్థానానికి ఎన్నిక జరిగిన సందర్భంగా ఏకగ్రీవంగా వైఎస్ఆర్సిపి పార్టీ తరపున మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా తిప్పాయపాలెం ఎంపీటీసీ బండి లక్ష్మీదేవిఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని, వారి కార్యాలయంలో కలసి డివిజనల్ అభివృద్ధి అధికారి కళ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బొగాని శ్రీనివాసులు, మండల పరిషత్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రామ సుబ్బారెడ్డి, శారద, రామిరెడ్డి, అటెండర్ అనంతమ్మ, డిఎల్ డి ఓ కార్యాలయ సిబ్బంది జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ లు ఘనంగా సత్కరించారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మాజీ సైనికుల సంఘం చైర్మన్ గా కెప్టెన్ జీసి అంకన్న



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 27): గిద్దలూరు నియోజకవర్గ మాజీ సైనికుల సంఘం చైర్మన్ గా కెప్టెన్ జి సి అంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన మాజీ సైనికుల సంఘం నాయకులు నూతన జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ చైర్మన్ గా కెప్టెన్ జి సి అంకన్న, వైస్ చైర్మన్ గా ఎం కోటారెడ్డి, సిహెచ్ లక్ష్మణ్ బాబు, కన్వీనర్ గా పి శ్రీనివాసులు, కో కన్వీనర్ గా ఎస్ వెంకట్ రెడ్డి, అడ్వైజర్ గా ఎస్ వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా హోని, ఎ ఆర్ కె రెడ్డి, ఎన్ శ్రీనివాసులు, కే సిహెచ్ పుల్లయ్య, ఎన్. పోలయ్య, ఎంపి వెంకటయ్య జంగలయ్య, పి గురువారెడ్డి, డి. సాంసన్, సిహెచ్ లక్ష్మణ్ బాబు, వెంకటేశ్వర్లు, డి దేవ సహాయం, ఓ శ్రీనివాసులు, పి పుల్లయ్య, ఎం డేవిడ్, జి అంకయ్య, ఎన్ బాల రంగారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జేఏసీ చైర్మన్ జి సి అంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## సెలవుపై వెళ్లిన తహసిల్దార్....!




### - ఇన్చార్జి ని నియమించక పోవడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

అగ్ని న్యూస్,పొదిలి (మార్చి 27): ప్రస్తుతం పొదిలి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఎం వి కృష్ణారెడ్డి గ్రూప్ వన్ పరీక్షల కోసం సిద్ధమయ్యేందుకు 45 రోజులు సెలవు పై వెళ్లారు.తహసిల్దార్ సెలవుపై వెళ్ళినప్పటికీ ఇంచార్జ్ కి తహసిల్దార్ కు బాధ్యతలు అప్పగించక పోవడంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు నిత్యం తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి వెళ్లిపోవడం నిత్య కృత్యం గా మారింది. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో అటు వ్యవసాయ పనులు ఆపుకొని, తహసిల్దార్ కారాృలయంలో తమ వ్యక్తిగత పనుల కోసం వచ్చే ప్రజలకు అక్కడ సిబ్బంది సమాధానం చెప్పక పోతుండడంతో నిత్యం నిరాశతో వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వివిధ పనులపై తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి సెలవు పై వెళ్లిన తహసిల్దార్ స్థానంలో ఇన్చార్జి నియమించి వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న జాయింట్ కలెక్టర్





అగ్ని న్యూస్,త్రిపురాంతకం (మార్చి 27): శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానము, బాల త్రిపుర సుందరి దేవి అమ్మ వార్ల ఉభయ దేవస్థానాలను గురువారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రజనీ,వారికి ఆలయ సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు.అర్చకులు విశ్వనాథ శర్మ, ప్రసాద్ శర్మ లు వేద ఆశీస్సులు అందచేసి, తీర్థప్రసాదాలు అందచేశారు.వీరి వెంట త్రిపురాంతకం తహసీల్దార్,ఇతర సిబ్బంది ఉన్నారు.

## తిరుమలనాథ స్వామి ఆలయానికి 4 మూటల దొన్నలు బహుకరణ



అగ్ని న్యూస్, సియస్ పురం (మార్చి27): పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం భాగంలో గురువారం శ్రీ దేవి భూదేవి సమేత తిరుమల నాద స్వామి వారి దివ్య క్షేత్రం దర్శించుకొని జీనుగువారి పల్లి గ్రామానికి చెందిన పత్తి జయమ్మ,స్వామి వారి ప్రసాద వితరణ కోసం 4 మూటలు దొన్నలు బహుకరించారు.దేవాలయం లో ప్రసాదం కొరకుప్లాస్టిక్ కప్ లు వాడకుండా దొన్నల లో ప్రసాదం భక్తులందరికీ పంచాలని స్వామి వారి సేవకుడు రామమూర్తికి 4 మూటల దొన్నాలను అందచేశారు. ఈ సందర్బంలో ఇంజినీర్ పాండియన్, అవుల వెంకట నారాయణ పాల్గొన్నారు.

## మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 27): స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సాయంత్రం 6 గంటలకు యర్రగొండపాలెం మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికను రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ అనుమాలశెట్టి సుబ్బారావు, ఏపీ ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంస్థ, జిల్లా కార్యవర్గ నిర్వాహక సభ్యుడు కొత్త మాసు అనంత వెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎన్నికను అందరి సమ్మతితో ఏకగ్రీవం చేయడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా పబ్బిశెట్టి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి పొట్టి బాల వెంకట సుబ్బారావు,కోశాధికారిగా వేముల నరేష్ లు ఎన్నిక అయ్యారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# కుట్ర రాజకీయాలతో కూటమి నాశనం...



### ఇవేమీ రాజకీయాలు... బలం లేని చోట రాజకీయాలు చేయడం అవసరమా.... రాజకీయమంటే ముడుపులు పొంది పక్కవారిని మోసం చేయడమే రాజకీయం అంటారా.....మోసపోయిన వారి పరిస్థితి ఏమిటి.....

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 27): ప్రశాంతంగా ఉన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కుట్ర రాజకీయాలకు తెర లేపుతూ రాజకీయం అడ్డుపెట్టు కొనడమే కాక పోలీసులను సైతం చేస్తున్న ఘనత ఇన్చార్జికి మాత్రమే దక్కిందని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. నియోజక వర్గంలోని మూడు స్థానాలు వైసిపి వశం కావడంతో ముందుగా ఎంపికైన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలిపారు అనంతరం ఆయన నివాస గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏనాడు ఎన్నడూ చూడని రాజకీయాన్ని ప్రస్తుత ఇన్చార్జి చేపడుతున్నారని అన్నారు. త్రిపురాంతకం మండలంలో బలం లేని విషయం ప్రతి ఒక్కరికి తెలిసినదే అని కానీ ఎంపీపీ అభ్యర్థి పై అక్రమ ఎస్సీ ఎస్టీ కేసు బనాయించడానికి చర్యలు చేపట్టింది ఎవరు ? ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమన్నారు. అందుకే ఇంచార్జ్ ఆకృత్యాలకు బలైన ఆ కుటుంబ సభ్యరాలు చివరకు న్యాయబద్ధంగా వైసిపికి అనుకూలంగా ఓటు వేశారంటే ఎక్కడ అక్రమాలు జరిగాయి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమన్నారు. ఇన్చార్జి పాలన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎలా ఉందంటే దోచుకో దాచుకో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టుకో అన్న రీతిలో ఈ తొమ్మిది నెలల పాలన కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం నేడు జరిగిన ఎంపిక కూటమికి చంప దెబ్బ అని వైసీపీకి ఉన్న బలం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎలా ఉంటుందో ప్రస్తుత ఇన్చార్జికి తెలిసి వస్తుందన్నారు. ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకొని ఆయన ఎలా ప్రవర్తిస్తున్నాడు ఇప్పటికే ప్రజలకు అర్థమైంది అన్నారు. వైసిపి పార్టీకి చెందిన ఎల్లారెడ్డిఅనే వ్యక్తి ద్వారా లాలూ చికి పాల్పడి వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడమే కాక వారిని మోసం చేసిన ఘనత ప్రస్తుత ఇన్చార్జి మాత్రమే దక్కిందన్నారు. వారిని మభ్యపెట్టి అధికారం ఆశ చూపించారని త్రిపురాంతకం మండలంలో 18 మంది వైసీపీ సభ్యులు ఉంటే వారికి ఆశ చూపి వారిని ఆర్థికంగా ఇబ్బంది పెట్టారని అన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో స్థానాలను వైసిపి అభ్యర్థులే స్వాధీనం చేసుకున్నారు అంటే నియోజకవర్గంలో ఇన్చార్జి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఒకరకంగా ఇన్చార్జి తమకు మేలు చేకూరుస్తున్నారని భవిష్యత్తులో తాము ఇతని చేస్తున్న అవినీతి కార్యక్రమాల వలన ముందంజలో ఉండటం ఖాయమన్నారు.

త్రిపురాంతకం మండలంలో 18 మంది తమ సభ్యులు ఉంటే ఒకరికి కండువాలు కప్పారని అనంతరం ఎంపీపీ అభ్యర్థి పై అక్రమ కేసును బనాయించారని. అలాగే కంకణాలపల్లె ఎంపీటీసీ అభ్యర్థిని బెదిరింపులు గురి చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తమ పార్టీలో ఉన్న మాజీ ఎంపీపీ టిడిపికి అనుకూలంగా మద్దతు తెలియ చేయాలంటూ బహిరంగంగానే తెలియజేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్ఆర్సిపి వెంట ఉన్న ఏ ఒక్కరు కూడా జగనన్నను మోసం చేయరని ఆ విషయం ఈపాటికి వారికి అర్థమయ్యే ఉండాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో అభ్యర్థులను కొనుగోలు చేయడానికి పెట్టిన శ్రద్ధ ఇంచార్జి ప్రజలపై లేదన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే మండల గ్రాంటులను కొట్టి వేయడానికి ఇటువంటి చర్యలకు చేపట్టినట్లు ఆయన విమర్శించారు. గడిచిన తొమ్మిది నెలల కాలంలో ఇన్చార్జి ఎన్ని అరాచకాలకు పాల్పడ్డారు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అన్నారు. మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయ రెడ్డి పై అక్రమ కేసును బనాయించారని అందుకు స్థానిక పోలీసులు సైతం తోడ్పాటు అందించారని ఎవరికీ తెలియకుండా ఎక్కడా లేనివిధంగా గొడ్డలి వినియోగించారని, దెబ్బలు తగిలాయని, కులదూషణ చేశారని, కేసులు నమోదు చేశారని కానీ అభ్యర్థిని అయితే అడ్డుకున్నారని వైయస్సార్ అభిమానాన్ని జగనన్నను అడ్డుకునే శక్తి ప్రస్తుతం ఎక్కడ లేదన్నారు.. అసలు ఓసీల మీద ఎస్సీ ఎస్టీ కేసు బనాయిస్తే కనీస సాక్ష్యం ఉండాలన్న ఇంగితం లేకుండా పోలీసులు సైతం ఇన్చార్జి ఆదేశాల మేరకు ప్రవర్తించడం ఇది నిజంగా సిగ్గుచేటన్నారు. నిజంగా తప్పు జరిగి ఉంటే కనీస సాక్ష్యం ఉండాలని అదే జరిగి ఉంటే నియోజకవర్గం లో ఏ స్థానాన్ని పొంది ఉండే వారు కాదని ఇన్చార్జి చేస్తున్న తప్పిదాల వల్లనే తమ గెలుపు సాధ్యమైందన్నారు. రాజకీయాలను రాజకీయంలా చేయాలని కానీ అలా కాక కుట్ర రాజకీయాలకు, అక్రమాలకు పాల్పడుతూ ప్రశ్నిస్తున్న తనపై తన అంతరంగీకులచే కించపరిచే విధంగా గ్రూపులలో కామెంట్లు పెట్టించడం తప్ప ఇక ఏమీ అతనికి చేతకాదంటూ ఎమ్మెల్యే ఇన్చార్జి పనితీరును విమర్శించారు. నిజంగా నీకు నియోజక వర్గ ప్రజలపై అపేక్ష ఉంటే అభివృద్ధిపై దృష్టి సారించాలని కానీ అలా కాక అక్రమాలకు పాల్పడుతూ ప్రతి ఒక్కరి దృష్టిలో ఏనాడో తన విలువను కోల్పోయిన ఘనత ఇన్చార్జి మాత్రమే దక్కింది అన్నారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయం వరకు ఇటువంటి ఇంచార్జ్ తమకు మాత్రమే ఉండాలని ఆయన ఆకాంక్షించారు... నాయకుడు అనేవారు పదిమందికి ఆదర్శవంతంగా నిలవాలని 10 మంది వద్ద నుండి లబ్ధి పొందుతూ అక్రమాలకు పాల్పడుతూ నమ్ముకున్న పార్టీ ప్రజలను నాయకులను భ్రష్టు పట్టిస్తూ కుట్ర రాజకీయాలకు తెర లేపుతూ భయంతో పని చేస్తున్న అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని నాయకులు అంటారా లేదో ఈపాటికి ప్రజానీకానికి అర్థమైంది అన్నారు. అధికారులు సైతం రెండు మూడేళ్ల పాటు ఉండే నాయకులను నమ్మవద్దని 60 ఏళ్ల పాటు ఉద్యోగ బాధ్యతలన ం నిర్వహించే మీరెక్కడ అక్రమాలకు పాల్పడమని అన్యాయాలకు వంత పాడాలని కోరుతూ మీ ఉద్యోగ బాధ్యతలను సైతం వారి చెప్పుచేతలలో పెట్టుకొనే అధికారులకు మడుగులొత్తుతారా అంటూ ఆయన ప్రశ్నించారు. అధికారులు సైతం ఆలోచనతో బాధ్యతలను ఉద్యోగాలను నిర్వహించాలని గడిచిన తొమ్మిది నెలల కాలంలో జరిగిన అన్యాయాల అక్రమాలపై కచ్చితంగా సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరి విషయాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తాటిపర్తి తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎంపికైన అభ్యర్థులను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డి, రామావత్ అరుణబాయి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి లతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాజి ఎంపిటిసి సభ్యులు దొడ్డ నారాయణరెడ్డిని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా

అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి27): మండలంలోని రాయవరం గ్రామం నందు మాజి ఎంపీటీసీ సభ్యులు దొడ్డ నారాయణరెడ్డి ఇటీవల కాలంలో గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతు హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు. అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నారాయణ రెడ్డిని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, నాయకులు పరామర్శించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 27): మండల కేంద్రమైన తర్లుపాడు మసీదు వద్ద రంజాన్ మాసాన్ని పురస్కరించు కొని జనసేన పార్టీ తర్లుపాడు మండల నాయకులు వెలుగు కాశీరావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, టిడిపి యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బాషాపతి రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వెలుగొండా రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల వెంకట్,టిడిపి సినియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు,గౌతుకట్ల సుబ్బయ్య, వెన్నా రాజా రామ్ రెడ్డి, వెన్నా వెంకట రెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, ఉపాధ్యక్షులు షేక్ ఖైరు, షేక్ ఖాసీంవలి,దొడ్డా సుబ్బారెడ్డి,తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు కొండెబోయిన సునీల్, గంజారపల్లి మహేష్, శివకాసి, మోషే జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్షిక రుణ ప్రణాళికలు తయారీపై శిక్షణ కార్యక్రమం





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 27): స్థానిక డ్వాక్రా బజార్ నందు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మహిళా సంఘ సభ్యులకు వార్షిక రుణ ప్రణాళికలు తయారీ కార్యక్రమం పై గ్రామ సంఘ వివో ఏలకు ఎంపిక చేయబడిన ఎనిమినేటర్లకు మొదటిరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం క్లస్టర్ ప్రత్యేక అధికారిగా నియమించబడిన జేడీఎం రజనీకాంత్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఒంగోలు సుధాకర్ లు విచ్చేసి శిక్షణ తీసుకునే వారందరూ నూటికి నూరు శాతం వారి అవసరాలకు అనుగుణంగా గ్రామ సంఘ సమావేశాలు ఏర్పాటు చేసి ఈ సర్వేను సక్రమంగా నిర్వహించాలని తెలియచేశారు. ఏపీఎం దుగ్గెమ్ పిచ్చయ్య, శిక్షకులకుసెర్ప్ ఎస్ హెచ్ జి యాప్ ద్వారా కుటుంబ ఆదాయ వివరాలను వార్షిక రుణ వివరాలను ఏ విధంగా నమోదు చేయాలిఅనే విషయాల పైన సభ్యులకు శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు ఝాన్సీరాణి, ఎల్ సి నాగభూషణం, సీసీ నాగయ్య, అకౌంటెంట్ నాగమణి, గ్రామ సంఘ వివో ఏలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.




## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కార్యక్రమం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి27): ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా. షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 250 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మన్నే రవీంద్ర పాల్గొన్నారు.ఆయన చేతుల మీదుగా ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా అందించడం జరిగింది. అలాగే మతసామరస్యాన్ని చాటుతూ హిందూ మహిళలకు కూడా రంజాన్ తోఫా అందించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో తన వంతు సమాజసేవగా భావించి క్లాస్ వన్ కాంట్రాక్టర్ గ్రంధి శీల సూర్యం ముస్లిం మహిళలకు చీరలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మన్నే రవీంద్ర మాట్లాడుతూము ందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మత పెద్దలకు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ. అందరూ సేవాభావం కలిగి ఉండాలని మహమ్మద్ ప్రవక్త ఆశయాలను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు ఇస్మాయిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు నేను ఎల్లప్పుడు నా తరఫున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా హిదాయ తుల్లా ,మొగల్ కరిముల్లా బేగ్, షేక్ జిలాని, సయ్యద్ జబివుల్లా, షేక్ ఇలియాజ్, సయ్యద్ మహబూబాబాద్, సయ్యద్ అమానుల్లా, షేక్ అర్షవలి, షేక్ మౌలానా జుబేర్, మౌలానా హనీఫ్, మౌలానా మహమ్మద్ హుస్సేన్, రిటైర్డ్ ఏఎస్ఐ మాబువలి,ముస్లిం యూత్ సొసైటీ ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జి మంద మరియబాబు,సభ్యులుషేక్ చోటు, సయ్యద్ ముక్తియార్, షేక్ సత్తార్, షేక్ నాజ్ భాష, షేక్ బాషా, షేక్ ఖాసిం వలి, షేక్ అబ్దుల్లా, షేక్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు..



## పుల్లలచెరువు వైస్ ఎంపీపీగా లింగగుంట రాములు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 27) : పుల్లలచెరువు మండల వైసీపీగా లింగంగుంట రాములు ఎన్నికయ్యారు. ఓటింగ్ జరగ్గా ఇరు వర్గాలకు సమానమైన ఓట్లు రావడంతో, అధికారులు టాస్ వేసి లింగంగుంట రాములు ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, త్రిపురాంతకం మండల ఎన్నికల్లో ఉండిపోవడంతో ఆయన ఓటు ఇక్కడ వేసే అవకాశం రాలేదు. దీనితో అధికారులు టాస్ కి అవకాశం కల్పించి, టాస్ ద్వారా ఎంపికను పూర్తి చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా మోహన్ రావు ఏకగ్రీవం

అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి27): మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా రాయవరం పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా అంగిరేకుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా తన్నీరు విజయలక్ష్మి, కోశాధికారిగా బలగాని శ్రీహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మోహన్ రావు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో సైనికుడు మృతి

అగ్ని న్యూస్, కంభం (మార్చి 27): అర్ధవీడు మండలం నారాయణ పల్లె గ్రామ నివాసి సగిలి రంగారెడ్డి అనే మాజీ సైనికుని కుమారుడు ఆర్మీ ఉద్యోగి సగిలి ఇంద్రసేనా రెడ్డి(26) యాక్సిడెంట్లో మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి హైదరాబాదులో జరిగిన పెళ్లి శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై ప్రయాణిస్తున్న తరుణంలో పల్నాడుజిల్లా మాచర్ల మండలం సమీపంలో డీసీఎం వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు 7 మద్రాస్ బెటాలియన్ లో ఉద్యోగి గా విధులు నిర్వహిస్తున్నాడు.

## రాచర్ల గేటు వద్ద తప్పని కష్టాలు



అగ్నిన్యూస్, గిద్దలూరు(మార్చి27): పట్టణంలో రాచర్ల గేటు వద్ద ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఒక రైల్వే గేటు మరమ్మత్తులకు నోచుకోవడంతో వాహనదారులు అతి కష్టం మీద గేటు దాటి ప్రయాణిస్తున్నారు.

## రెవెన్యూ చట్టాలు, రీ సర్వే పై అవగాహన





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 27): స్థానిక టి టి డి కళ్యాణ మండపంలో గురువారం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, తహసిల్దార్ చిరంజీవి ఆధ్వర్యంలో డివిజన్ లోని అందరూ తహశీల్దార్లు, ఆర్ ఎస్ డి టి, యం ఎస్, వి ఆర్ ఓలు,వి ఎస్ లకు రెవెన్యూ చట్టాల గురించి,రీ సర్వే గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ లోని ఎమ్మార్వోలు సిబ్బంది పాల్గొన్నారు.




## జీవన సౌరభాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 27) :కొమరోలు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి సంకలన పరిచిన జీవన సౌరభాలు పుస్తకాన్ని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అన్నా రాంబాబు ఆవిష్కరించారు. గురువారం మార్కాపురం ఆర్అండ్‌బి అతిథి గృహంలో పుస్తకం ఆవిష్కరించిన అన్నారాంబాబు,సంకలన కర్త వెంగయ్య చౌదరి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం

**- రు. 15 లక్షల ఆస్తి నష్టం**

**- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా**





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 27): పట్టణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తర్లుపాడు రోడ్డులోని పుల సుబ్బయ్య కాలనీలో పెయింటింగ్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలనుఅదుపు చేశారు. ఈ సంఘటనలో వెంకటేశ్వర రెడ్డి కి  చెందిన షాప్ లో సుమారు  15 లక్షల రూపాయలు విలువ చేసే పెయింటింగ్ వస్తువులు, ఇతర సామాగ్రి మంటల్లో కాలి పోయాయని యజమాని వెంకటేశ్వర్ రెడ్డి వాపోయారు.

## అగ్నిప్రమాద బాధితుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాంబాబు

టౌన్ వైఎస్సార్సీపీ నాయకులు తనుబుద్ధి  వెంకటేశ్వరరెడ్డి కి చెందిన పెయింట్ దుకాణంలో  గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నారాంబాబు హుటాహుటిన వెళ్లి ప్రమాదం జరిగినతీరు,నష్టం గురించి వాకబు చేశారు. బాధితుడు వెంకటేశ్వరరెడ్డి తో మాట్లాడారు.

... Enter to Learn - Leave to Serve ...
AKVK ONGOLE
ఆంధ్రకేసరి విద్యాకేంద్రం
జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల
(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)
ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in
ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89
AKVK
PRIVATE COLLEGE
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ANU Distance Education
HOSTEL Facility Available
BUS Facility Available
ఎగ్జిక్యూటివ్ కమిటి
అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొండూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు
జనరల్ బాడీ మెంబర్లు
శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయి కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)
President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్నా' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
KITS
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML (Artificial Intelligence & Machine Learning) - 60
CSE-AI (Artificial Intelligence) - 60
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)